

బాగ్‌అంబర్‌పేట డివిజన్, సాయిబాబానగర్‌లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, మహిళలు

కోఠిలోని సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖానలోని ఆవరణలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో వైద్యులతో కలిసి ఆడుతున్న దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ జాలెం అనురాధ



కాచిగూడ : కాచిగూడ డివిజన్‌లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్, కన్నె రమేశ్‌యాదవ్, కేసరి నర్సింగ్‌రావు యాదవ్

సద్దుల సంబురం..

అబిడ్స్, అంబర్‌పేట, నాంపల్లి తదితర ప్రాంతాల్లో గురువారం నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలు సందడిగా సాగాయి. తీరొక్క పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి..శ్రీరామరామరామ ఉయ్యాలో.. జయరామరామరామ ఉయ్యాలో అంటూ ఆటాపాటలతో ఆడపడచులు సందడి చేశారు. బతుకమ్మలతో పాటు గౌరమ్మలను చెరువులో నిమజ్జనం చేసి ప్రసాదాలను ఇచ్చిపుచ్చుకున్నారు. పోయిరా గౌరమ్మా పోయిరావమ్మా.. మళ్లొచ్చే యేడాది తిరిగిరావమ్మా.. అంటూ పాటపాడుతూ గౌరమ్మను, బతుకమ్మను పుట్టింటికి సాగనంపారు. వేడుకలను తిలకించేందుకు వేలాది మంది భక్తులు రాగా సందడి వాతావరణం నెలకొంది.

నల్లకుంట డివిజన్, గోల్నాకలో గురువారం రాత్రి నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో మహిళలు

నాంపల్లి నియోజకవర్గం, మెహిదీపట్నం సరోజినిదేవి కంటి ఆస్పత్రిలో టీఎన్‌జీవో ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ముగిశాయి. ఈ వేడుకల్లో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని, ఆర్ఎంఓ డాక్టర్ నజాఫీ బేగం, టీఎన్‌జీవో ఆస్పత్రి అధ్యక్షుడు బాల్‌రాజ్‌లు పాల్గొని మహిళా సిబ్బందిని ప్రోత్సహించారు.

కాచిగూడ : జీబీఆర్ కరాటే అకాడమీ వ్యవస్థాపకుడు, కరాటే మాస్టర్ డాక్టర్ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో దేవిరెడ్డి విజితారెడ్డి , అమృతరెడ్డి, సంతోషిణిరెడ్డి, షైనీ,తదితరులు

అబిడ్స్: గుడిమల్కాపూర్ మహేష్‌నగర్ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

సుల్తాన్‌బజార్: దుర్గాష్టమిని పురస్కరించుకొని ఉస్మానియా దవాఖానలోని ఆపరేషన్ థియేటర్-2లో ఘనంగా ఆయుధ పూజను నిర్వహించారు. ఈ మేరకు గురువారం జరిగిన పూజల్లో ఇన్‌చార్జి సిస్టర్ మేరీ, థియేటర్ అసిస్టెంట్ సూర్య ప్రకాష్, దవాఖాన సూపరింటెం డెంట్ డాక్టర్ రాఖేశ్ సహాయ్, అనస్థీషియా విభాగాధిపతి డాక్టర్ అభిమన్యు సింగ్, అనస్థీషియా ఇన్‌చార్జి డాక్టర్ చంద్రశేఖర్, జనరల్ సర్జరీ విభాగం వైద్యులు డాక్టర్ సిద్దిపేట రమేశ్, డాక్టర్ లక్ష్మీ నారాయణ్, డాక్టర్ రంగా అజ్మీరా, తదితరులు పాల్గొన్నారు.

అబిడ్స్: జియాగూడలో జరిగిన బతుకమ్మ సంబురాల్లో ప్రతిభ కనబర్చిన యువతికి షీల్డ్‌ను అందజేస్తున్న కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షుడు మంగి కిశోర్ కుమార్

ఎస్సీ వర్గీకరణ తెలంగాణలో అవసరం లేదు

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ చెన్నయ్య

అభివాదం చేస్తున్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ చెన్నయ్య , తదితరులు

రవీంద్రభారతి, అక్టోబర్ 10 : ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అవ స రం లేదని, ఎస్సీల్లో ఎక్కువ మంది లబ్ధి పొందింది మాదిగకుల స్థులేనని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమి తి చైర్మన్ చెన్నయ్య అన్నారు. ఈ మే రకు బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కో చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, బేల బాలకిషన్, గోపోజు రమేశ్, బత్తుల రాంప్రసాద్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఎస్సీవర్గీకరణలో సీఎం రేవంత్‌రెడ్డి అత్యుత్సాహం తగ్గించుకోవాలని ,అస లు వర్గీకరణ అంశం తెలంగాణకు వర్తించ దనే విషయాన్ని గుర్తించాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా ఎస్సీ అభివృద్ధికి ఎలాంటి పథకాలు ప్రవేశపెట్టలేదని విమర్శించారు. ఎస్సీ బ్యాక్‌లాగ్ పోస్టులను ఎందుకు భర్తీ చేయడంలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో నోరువిప్పని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన పదవీకి వెంటనే రాజీనామా చేయాలన్నారు. గురుకుల కార్యదర్శిగా ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పనిచేసిన కాలంలో జరిగిన విద్య,ఉద్యోగ పదోన్నతులు, కాంట్రాక్టులపై సీబీఐ విచారణ చేపట్టాలని అన్నారు. లింగస్వామి, శ్రీనివాస్, కరణం కిషన్, గుడిమల్ల వినోద్‌కుమార్, మన్నె శ్రీరంగా, అనిల్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

సుల్తాన్‌బజార్,అక్టోబర్ 10: బకాయిపడిన డీఏలు, పెండింగ్ బిల్లులు, ఎంపీహెచ్ ఏ(ఎఫ్)రిక్రూట్ మెంట్‌లను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ (హెచ్-1)యూనియన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి సాయిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కోఠిలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్‌తో కలిసి మాట్లాడారు. ప్రభు త్వం బకాయిపడిన డీఏలను, ఈ కుబేర్‌లో పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని అన్నారు. జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ, సప్లిమెంటరీ వేతనాలు, సరెండర్ లీవ్‌లు, గత పీఆర్‌సీ బకాయిలు, మార్చి నుంచి ఉద్యోగ విరమణ పొందిన వారికి పెన్షనరీ బెనిఫిట్స్ తదితర బిల్లులు ట్రెజరీలో ఆమోదం పొందినప్పటికీ సంబంధితుల ఖాతాల్లో జమ కావడం లేదన్నారు.

తిరుమల బ్రహ్మోత్సవాల్లో నగర కళాకారుల బృందం..

తిరుపతి తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో నగరానికి చెందిన విఘ్నేశ్వర ఆర్ట్స్ అకాడమీకి చెందిన 61 మంది కళాకారుల బృందం పాల్గొని పలు అంశాలను ప్రదర్శించారు. తిరుమల మాడవీధుల్లో తెలంగాణ సంస్కృతికి చెందిన గొండు, కొమ్ము, కోయ, లంబాడ, మాతురి ముత్యాలు ప్రదర్శనలు చేశారు. వ్యవస్థాపకులు సుక్క గణేశ్, పోతరాజ్ అమృత్‌కుమార్‌ల నేతృత్వంలో కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు. – మెహిదీపట్నం అక్టోబర్ 10

రతన్ నావల్ టాటాకు భారతరత్న ఇవ్వాలి..

కాచిగూడ, అక్టోబర్ 10: పేదల పక్షాన నిలిచి నేడు కోట్ల కుటుంబాలకు ఆదర్శంగా నిలిచిన రతన్ నావల్ టాటా(86)కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలని కళాబంధు, ప్రముఖ వ్యాపారవేత్త, డాక్టర్ జి.అనూహ్య రెడ్డి అన్నారు. గురువారం కాచిగూడలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. పేదవాడి కారు కలలను తీర్చిన పారిశ్రామిక దిగ్గజం,టాటా సన్స్ గౌరవ చైర్మన్ రతన్ టాటా అని, దేశ, విదేశాల్లో పేరొందిన కంపెనీలు స్థాపించి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు జీవనోపాధి కల్పించిన మహోన్నత వ్యక్తి అని ఆమె కొనియడారు. తన ఆశయాలు ఎక్కడ పక్కదారి పడతాయో అనే ఆందోళనతో తన వైవాహిక జీవితానికి కూడా దూ రంగా ఉన్న మహోన్నత వ్యక్తి అని కొనియడారు.

కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

కార్వాన్ నియోజకవర్గంలో మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ గురువారం దారుస్సలాంలో లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్, ఎంఐఎం కార్పొరేటర్‌ల ప్రతినిధులు మహ్మద్ హరూన్ ఫర్హాన్, వజీ ఉజ్జమాసిద్ధికీ, తదితరులు పాల్గొన్నారు. – మెహిదీపట్నం అక్టోబర్10

దేశంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది ముందుకు సాగాలని పవిత్ర మక్కాలో టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ నెల 4న ఆయన.. తన కుటుంబ సభ్యులతో కలిసి పవిత్ర మక్కా,మదీనాలలో ఉమ్రా చేయడానికి తరలి వెళ్ళారు.ఈ సందర్భంగా కాబా ప్రార్థన స్థలంలో ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. – సుల్తాన్‌బజార్,అక్టోబర్ 10

ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. గురువారం మెహిదీపట్నం, ఆసిఫ్‌నగర్, మల్లేపల్లి డివిజన్‌ల ప్రజలు .. ఎమ్మెల్యేను కలిసి పలు సమస్యలపై ఫిర్యాదులు చేశారు. స్పందించిన ఎమ్మెల్యే ..అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. – మెహిదీపట్నం అక్టోబర్ 10

బతుకమ్మకుంటను రక్షిస్తా..

మాజీ రాజ్యసభ సభ్యుడు హనుమంతరావు

అంబర్‌పేట, అక్టోబర్ 10: నా చిన్నప్పటి నుంచి చూస్తున్న బతుకమ్మకుంటలో మహిళలు బతుకమ్మలు ఆడి అక్కడే వేసేవారు... నేను కూడా ఇక్కడే ఈత కొట్టిన... ఇప్పుడు ఓ నాయకుడు అక్కడ కుంటనే లేదని పచ్చి అబద్ధం చెబుతున్నాడు... ఇది పక్కా బతుకమ్మకుంటనే.. దీన్ని రక్షిస్తా. ఇక్కడికి వచ్చే మహిళలు బతుకమ్మ ఆడేలా చూస్తా.. అని మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు అన్నారు. గురువారం ఆయన బాగ్‌అంబర్‌పేటలోని తన స్వగృహంలో బతుకమ్మకుంటపై మీడియాతో మాట్లాడారు. బతుకమ్మకుంటను ఈరోజు సృష్టించింది కాద ని, గుగూల్ మ్యాప్ చూస్తే అర్థం అవుతుందన్నారు. జీహెచ్ఎంసీ చేసిన లేఅవుట్‌లో కూడా వాటర్ బాడీ అని ఉందని మ్యాప్‌ను చూపించారు. బతుకమ్మకుంటలో బతుకమ్మ ఆడే వరకు నిద్రపోనని చెప్పారు. సర్వే నంబర్ 562/1 సయ్యద్ ఆజాంకు చెందిన ఎక్సెస్ భూమి అని, దాన్ని ప్రభుత్వానికి అప్పగించడం జరిగిందని తెలిపారు. మా ఆడప డచుల కోసం కుంటను రక్షిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పి.నారాయణస్వామి, పి.జ్ఞానేశ్వర్‌గౌడ్, దిడ్డి రాంబాబు, పులిజగన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్.లక్ష్మణ్‌నాయక్, గరిగంగి రమేశ్, శంభుల శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

రైలు ఢీకొని మహిళ మృతి

కాచిగూడ,అక్టోబర్ 10: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని ఓ మహిళ మృతి చెందింది. కాచిగూడ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య వివరాల ప్రకారం.. జల్‌పల్లిలోని రాంనగర్ కాలనీకి చెందిన కిషన్ భార్య జంగమ్మ(52) కూలీ. గురువారం శివరాంపల్లి-ఫలక్‌నామ రైల్వేస్టేషన్‌ల మధ్య పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో జంగమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. రైల్వే పోలీసులు మృత దేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు.

శ్రీదుర్గాదేవిగా అంబర్‌పేట మహంకాళి అమ్మవారు, బతుకమ్మకుంట మైసమ్మ అమ్మవారు, జైస్వాల్ గార్డెన్ అమ్మవారు

దుర్గాదేవిగా అమ్మవారు

అంబర్‌పేట, అక్టోబర్ 10: అంబర్‌పేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం నియోజకవర్గంలోని కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట డివిజన్ల పరిధిలో ఉన్న అమ్మవారి దేవాలయాలు, మండపాల వద్ద అమ్మవారిని భక్తులు పెద్ద ఎత్తున వచ్చి దర్శించుకున్నారు. అంబర్‌పేట మహంకాళి దేవాలయం లో అమ్మవారిని శ్రీదుర్గాదేవిగా అలంకరించారు. ఇందులో భాగంగా కుంకుమార్చన, చండీహోమం నిర్వహించారు. దేవస్థాన సేవా సమితి చైర్మన్ పి.జ్ఞానేశ్వర్‌గౌడ్, వైస్ చైర్మన్ జి.లక్ష్మణ్‌గౌడ్, చీఫ్ అడ్వైయిజర్ కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, అధ్యక్షుడు శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి బిందు మల్లికార్జున్‌గౌడ్, కోశాధికారి జి.శ్రీధర్‌గౌడ్, కార్యదర్శి సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి డి.కిశోర్, తదితరులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. బతుకమ్మకుంట మైసమ్మ అమ్మవారిని కూడా శ్రీదుర్గాదేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా లక్ష్మీగణపతి, నవదుర్గా హోమం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేపట్టారు. దేవాలయ అధ్యక్షుడు కోట్ల శివకుమార్, కిరణ్‌కుమార్, సంతోశ్ అన్ని ఏర్పాట్లు చేశారు.

అబిడ్స్ : ఆర్యన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోషామహల్‌లో నెలకొల్పిన దుర్గామాత మండపంలో పూజలు నిర్వహించిన గోషామహల్ బీఆర్ఎస్ నాయకులు కోటి శైలేశ్ కురుమ, కంకర్ల రాకేశ్, తదితరులు

అబిడ్స్: దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహారాజ్‌గంజ్ గౌలిగూడలో చేపట్టిన అన్న ప్రసాద కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్‌రావు , తదితరులు

అబిడ్స్: నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో దాండియా నృత్యాల్లో ప్రతిభ కనబర్చిన చిన్నారులకు బహుమతులు ప్రదానం చేసిన రామాయణ్ మేళా చీఫ్ కన్వీనర్ గోవిందరాజు

అబిడ్స్ : వాటర్ వర్క్స్ బాలాపూర్ సెక్షన్‌లో దుర్గామాత పూజలు నిర్వహిస్తున్న జలమండలి గుర్తింపు సంఘం ఐన వాటర్ వర్క్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, సీజీఎం నాగేందర్, జనరల్ మేనేజర్, డీజీఎంలు, మేనేజర్‌లు, సెక్షన్ నాయకులు సత్యనారాయణ

సుల్తాన్‌బజార్ : విజయనగర్ కాలనీ, శ్రీ హనుమాన్ దేవస్థానం ఆవరణలోని శ్రీ బాలత్రిపుర సుందరి దేవాలయంలో కనకదుర్గా దేవిగా భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు.

దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా గోల్నాక న్యూ ఇందిరానగర్‌లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బోగ స్వామి, నగేశ్, అంబాదాస్, బాలనర్సయ్య, సత్యనారాయణ, మహిళలు పాల్గొన్నారు.

దేవీ శరన్నవరాత్రుల వేడుకల్లో భాగంగా అంబర్‌పేట డివిజన్ చెన్నారెడ్డినగర్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, తదితరులు

మెహిదీపట్నం : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల పూజలో పాల్గొన్న గోల్కొండ బోనాల కులవృత్తుల సంఘం నాయకులు బి.శ్రీకాంత్ చారి , తదితరులు

దసరారా నవరాత్రుల సందర్భంగా పేదల ఆకలి తీర్చడానికి అన్నదానాలు ఎంతగానో దోహదపడుతాయని జై భవానీ యూత్ అసోసియేషన్ నిర్వాహకులు ఎ.సూర్యప్రకాశ్‌సింగ్ అన్నారు. జై భవానీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బర్కత్‌పుర చమన్ వద్ద భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పోతం శెట్టి సురేశ్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. – కాచిగూడ